

విజన్ పక్షం

PRGI.TGBIL/26/A0206



డెల్టా సీఈవోపై మస్క్ ఫైర్.. మీ ఉద్యోగం ఊడుతుంది జాగ్రత్త అంటూ వార్నింగ్!

సంపుటి:-01, సంచిక:-126, గురువారం 01-10-2026, పేజీలు:-4, వెల: 2/-, ఎడిటర్:- ఎల్లని రాజేశ్వర్ గౌడ్ , పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

ఖమేనీ అంత్యక్రియలకు మోదీ దూరం

భారత్ తరఫున వెళ్లేది వీరే..!

- ఖమేనీ అంతక్రియలు ప్రారంభం
- ఆ సమయంలో ఇండోనేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటనకు మోదీ
- ముందే ఖరారైన షెడ్యూల్ కారణంగా అంత్యక్రియలకు ప్రధాని దూరం
- భారత్ తరఫున బిహార్ గవర్నర్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి
- ఖమేనీ ఖననం



ఇరాన్ దివంగత మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకావడం లేదు. ఆయన స్థానంలో బీహార్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అతా హస్నైన్, కేంద్ర విదేశాంగ శాఖ - మిగతా 2 లో

అమెరికా దాచిన నిజం?.. ఇరాన్ దాడులతో భారీ నష్టం!

- అమెరికా స్థావరాలకు భారీ నష్టం జరిగిందన్న నివేదిక
- బహ్రెయిన్‌లోని నౌకాదళ స్థావరానికి తీవ్ర దెబ్బ
- సైనిక స్థావరాల మార్పుపై పెంటగాన్ ఆలోచన
- పునర్నిర్మాణానికే 400 మిలియన్ డాలర్ల అంచనా
- మొత్తం యుద్ధ వ్యయం 40 బిలియన్ డాలర్లకు చేరినట్లు అంచనా



ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడుల వల్ల పశ్చిమాసియాలో అమెరికా సైనిక స్థావరాలకు అధికారికంగా వెల్లడించిన దానికంటే చాలా ఎక్కువ నష్టం జరిగిందని ఓ నివేదిక వెల్లడించింది. దీంతో ఆ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాల భద్రత, - మిగతా 2 లో

మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు



- మూసీ ప్రాజెక్టు భూసేకరణ, పునరావాసం అంశాలపై పొంగులేటి సమీక్ష
- ఇళ్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని ఆదేశం
- భూములు కోల్పోయే రైతులకు పరిహారం, పునరావాసం కల్పిస్తామని వెల్లడి

మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగనీయబోమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. - మిగతా 2 లో

కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి



వాటితోనే రేవంత్ గెలిచారా?: కవిత

- దేశ వ్యాప్తంగా ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందన్న కవిత
- బోధన్ లో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని వెల్లడి
- హైదరాబాద్‌లో ఉండే చాలా మందికి ఏపీలో కూడా ఓట్లు ఉన్నాయన్న కవిత

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)- మిగతా 2 లో

రాముడు-శివుడిపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

- జాతీయ రాజకీయాల్లో దుమారం
- ఉత్తర, దక్షిణ భారతదేశంపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలతో వివాదం
- తాము ద్రావిడులమని, శివభక్తులమని.. ఉత్తరాది వారు ఆర్యులని, రామభక్తులని వ్యాఖ్య
- హిందువులను విడదీసేందుకే రేవంత్ మాట్లాడుతున్నారని బీజేపీ ఆరోపణ
- రాహుల్ గాంధీ ఆదేశాలతోనే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారని బీజేపీ విమర్శ



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి.

జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న సీతక్క

- వీబీ జీ రామ్ జీ పథకంపై కేంద్రానికి అభ్యంతరాలను తెలియజేసిన సీతక్క
- కొత్త పథకం ప్రవేశపెడితే మొత్తం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని వ్యాఖ్య
- పీఎం ఆవాస్ యోజన కింద తక్షణమే గృహాలను మంజూరు చేయాలని విన్నపం



వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయని మంత్రి సీతక్క కేంద్రానికి తెలియజేశారు. ఈరోజు ఢిల్లీలో జరిగిన జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న ఆమె... తెలంగాణలో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాల వివరాలను కేంద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా? లేక కొత్త పథకం తీసుకురావాలా? అనే అంశంపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని సీతక్క ప్రకటించారు. కొత్త పథకం ప్రవేశపెడితే 100 శాతం ఆర్థిక భారం రాష్ట్రంపైనే పడుతుందని, ఇది సమస్యాత్మకమని కేంద్రానికి తెలియజేశారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో - మిగతా 2 లో

బంగారం కొనుగోళ్లు తగ్గించారు ప్రజలకు మోదీ ధన్యవాదాలు



- బంగారం కొనుగోళ్లు, ఇంధన వాడకం తగ్గించినందుకు ప్రజలకు మోదీ ధన్యవాదాలు
- పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ప్రధాని చేసిన విజ్ఞప్తికి అద్భుత స్పందన
- సీషెల్స్ పర్యటన నుంచే 135వ మన్ కీ బాత్‌లో ప్రసంగించిన ప్రధాని
- ప్రజల ఐక్యత అంతర్జాతీయ వేదికపై దేశానికి బలమని వ్యాఖ్య

పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం దృష్ట్యా తాను చేసిన విజ్ఞప్తికి స్పందించి, బంగారు - మిగతా 2 లో

దేవుడి పేరుతో రాజకీయాలు వద్దు




- దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్న పొన్నం
- ప్రతి ఒక్కరి విశ్వాసాలను గౌరవించడం మన సంస్కృతి అని వ్యాఖ్య
- ఆలయాల అభివృద్ధి ప్రభుత్వ బాధ్యత అని స్పష్టీకరణ

రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడి పేరును వాడుకోవడం సరికాదని, అది ఎవరికీ మేలు చేయదని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ - మిగతా 2 లో

మూడు నెలల్లో ఎన్నికలు రావొచ్చు డీఎంకే శ్రేణులకు స్టాలిన్ పిలుపు

- తమిళనాడులో రాజకీయాలు వేగంగా మారుతున్నాయన్న డీఎంకే అధినేత
- ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపు
- టీవీకే మిత్రపక్షాల సపోర్ట్‌తో అధికారంలోకి వచ్చిందన్న స్టాలిన్
- అందుకే ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతుందోనని అనుమానం
- టీవీకే హయాంలో అభివృద్ధి మందగించిందన్న మాజీ సీఎం




తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశం ఉందని డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ అన్నారు. మరో ఐదేళ్లు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, మూడు నెలలు లేదా ఆరు నెలల్లో ఎన్నికలు రావొచ్చని పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశారు. ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. చెన్నైలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాజీ మంత్రి

ఇక్కడున్నది మోదీ-చంద్రబాబు-పవన్ అని గుర్తుంచుకోవాలి

సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్

- మోదీ సహకారం, పవన్ హుషారుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామన్న చంద్రబాబు
- గత ప్రభుత్వ హయాంలో 880 కి.మీ. సీసీ రోడ్లు వేశారన్న చంద్రబాబు
- మేం రెండేళ్లలో 6,500 కి.మీ. వేశామని వెల్లడి
- అభివృద్ధికి అడ్డుపడితే ఎంతమాత్రం సహించబోమని హెచ్చరిక
- స్థానిక ఎన్నికల్లోనూ కూటమిదే విజయం ఖాయమన్న చంద్రబాబు




కూటమి ప్రభుత్వం పేదలకు పట్టాభిషేకం చేస్తుంటే, మరికొందరు విధ్వంసంతో రక్తాభిషేకం చేస్తామంటున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే సహించే ప్రసక్తి లేదని, ఇక్కడ ఉన్నది మోదీ, చంద్రబాబు, పవన్ అని గుర్తుంచుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రత్యర్థులను హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోని విధ్వంసానికి, నేటి కూటమి ప్రభుత్వ వికాసానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు. ఉదయగిరి నియోజకవర్గంలో నిర్వహించిన 'పల్లె పండుగ-3.0' బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారం, తన అనుభవం,

బుల్లెట్ ట్రైన్ పేరుతో రియల్ ఎస్టేట్ దందా

బుల్లెట్ ట్రైన్ భూసేకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందన్న కేటీఆర్

బహదూర్‌పల్లి రైతుల వ్యవసాయ భూములను తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడి



శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వద్ద ప్రభుత్వ భూమి ఉందగా రైతుల భూములు ఎందుకని ప్రశ్న బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున రియల్

ఏపీ డిజిటల్ భవిష్యత్తుపై చంద్రబాబు ఫోకస్

సునీల్ మిట్టల్‌తో కీలక భేటీ



- ★చంద్రబాబుతో భారతీ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ సునీల్ మిట్టల్ భేటీ
- ★రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలపై కీలక చర్చలు
- ★డేటా సెంటర్లు, కనెక్టివిటీ, అండర్ సీ కేబుల్‌పై ప్రధానంగా దృష్టి
- ★చర్చలు ఫలప్రదంగా సాగాయన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు - మిగతా 2 లో

వైద్య పరీక్షల కోసం భార్యతో

కలిసి ముంబై వెళ్లిన పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి – సంబంధించిన వైద్య పరీక్షల నిమిత్తం ఆయన ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రికి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ఆయన వెంట భార్య అన్నా కొణిదెల కూడా ఉన్నారు. గత కొంతకాలంగా పవన్ కల్యాణ్ రెండు భుజాలకు సంబంధించి 'రొటేటర్ కఫ్' గాయంతో బాధపడుతున్నారు. ఈ గాయం కారణంగా ఆయన భుజాల కండరాలు చిట్లినట్లు సమాచారం. ఎన్నికల ప్రచార సమయంలోనూ ఈ నొప్పితో ఇబ్బంది పడినప్పటికీ, ఆయన తన పర్యటనలను కొనసాగించారు. ప్రస్తుతం ప్రభుత్వ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే ఆయన ముంబైలోని ప్రముఖ ఆసుపత్రికి వెళ్లినట్లు తెలుస్తోంది. తాను వరుసగా సినిమాలు చేసిన సమయంలో తగిలిన గాయాలు ఇప్పుడు బాధిస్తున్నాయని పవన్ పలు సందర్భాల్లో చెప్పారు. ఇటీవల ఆయనకు సైనస్ శస్త్రచికిత్స కూడా జరిగింది.

ఏపీ డిజిటల్ భవిష్యత్తుపై చంద్రబాబు ఫోకస్

మొదటి పేజీ తరువాయి – నాయుడు కీలక సమావేశం నిర్వహించారు. ప్రముఖ టెలికాం దిగ్గజం భారతీ ఎంటర్‌ప్రైజెస్ వ్యవస్థాపక చైర్మన్ సునీల్ భారతీ మిట్టల్‌తో ఆయన భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన కనెక్టివిటీని అందించడం, డిజిటల్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. సునీల్ మిట్టల్‌తో జరిగిన చర్చలు అత్యంత ఫలప్రదంగా సాగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. "ఆంధ్రప్రదేశ్ డిజిటల్ మౌలిక సదుపాయాల బలోపేతం, పౌరులకు మెరుగైన కనెక్టివిటీని అందించడంపై నిర్మాణాత్మక చర్చలు జరిగాయి" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు, విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రాజెక్టులో భారతీ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన ఎయిర్‌టెల్ నెక్స్‌ట్రా ఇప్పటికే భాగస్వామిగా ఉంది. భారీ పెట్టుబడులతో, స్వచ్ఛ ఇంధనంతో నడిచేలా రూపొందిస్తున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి 2026 ఏప్రిల్‌లో శంకుస్థాపన చేసేలా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ ప్రాజెక్టును 2028 సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇదివరకే భాగస్వామ్య సంస్థలను కోరారు.

మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు

మొదటి పేజీ తరువాయి – భూసేకరణ, పునరావాసం అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి... మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకుని భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని సూచించారు. భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం, పునరావాసం అందించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరం మరింత అందంగా మారాలని, విస్తృతంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రాజెక్టు వల్ల ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

కొడంగల్‌లో 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయి

మొదటి పేజీ తరువాయి – ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ హాట్ టాపిక్ గా మారింది. దీనిపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఇప్పటివరకు ఎనిమిది సార్లు 'సర్' ప్రక్రియ జరిగిందని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 7 వేల ఓట్లు తీసేశారని... దీనిపై ఎన్నికల సంఘం తక్షణమే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లో కేవలం 800 ఓట్లను మాత్రమే తొలగించారని కవిత విమర్శించారు. కానీ తాము క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే.. అక్కడ ఏకంగా 33 వేల డూప్లికేట్ ఓట్లు ఉన్నట్లు తేలిందని అన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి 32 వేల మెజారిటీతోనే గెలిచారని.. ఈ డూప్లికేట్ ఓట్లతోనే ఆయన గెలిచారా? అనే అనుమానం తమకు ఉందన్నారు. సినీనటుడు ప్రకాశ్ రాజ్‌కు రెండు వేర్వేరు చోట్ల ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించడానికి ఏడేళ్ల సుదీర్ఘ సమయం పట్టిందని ఈసీని విమర్శించారు. హైదరాబాద్‌లో ఉండే చాలా మంది ఓటర్లకు అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఓట్లు ఉన్నాయని, ఈ డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో అధికారులు ఫెయిల్ అయ్యారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా 'సర్' ప్రక్రియ జరుగుతున్నందున.. రాష్ట్రాల మధ్య ఉన్న ఓటర్ డేటాను లోతుగా పరిశీలన చేయాలని కవిత సూచించారు. ఒక పౌరుడికి దేశంలో ఎక్కడైనా ఒకే ఒక్క చోట మాత్రమే ఓటు ఉండేలా చూడాలని అన్నారు. డూప్లికేట్ ఓట్ల స్కామ్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

భారీ వర్షాల ఎఫెక్ట్.. సీఎం రేవంత్ సభ రద్దు

మొదటి పేజీ తరువాయి – వర్షాల కారణంగా సభను హైదరాబాద్‌కు మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మధిర నియోజకవర్గంలో మంగళవారం నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సభను రద్దు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. సభను హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని 'రైతు భరోసా పంపిణీ సదస్సు'గా నిర్వహించనున్నారు. కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని మంత్రులు, ఉన్నతాధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులు ఇందులో పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాల్లోని రైతు వేదికల ద్వారా డిజిటల్, వర్చువల్ విధానంలో సమావేశాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించనున్నారు.

ఖమేనీ అంత్యక్రియలకు మోదీ దూరం



మొదటి పేజీ తరువాయి – సహాయ మంత్రి పవిత్ర మార్గెరిటా భారత ప్రతినిధులుగా పాల్గొననున్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ ఇటీవల ప్రధాని మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. అయితే ఆ సమయంలో ఇండోనేషియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పర్యటన ఇప్పటికే ఖరారు కావడంతో మోదీ హాజరు కాలేకపోతున్నారు. ఈ షెడ్యూల్ ముందుగానే ఖరారైందని అధికార వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడిలో ఖమేనీ మరణించారు. తొలుత మార్చిలో అంత్యక్రియలు నిర్వహించాలని భావించారు. కానీ ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా వాటిని వాయిదా వేశారు. ఇప్పుడు జులైలో పలువురు దేశాధినేతలు, ప్రతినిధుల సమక్షంలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జులై 4న టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా సముదాయంలో ఖమేనీ భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. చివరి అంత్యక్రియలు జులై 9న ఖమేనీ స్వస్థలమైన మష్హద్‌లోని ఇమామ్ రెజా దర్గా వద్ద జరగనున్నాయి.

దేవుడి పేరుతో రాజకీయాలు వద్దు

మొదటి పేజీ తరువాయి – శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రతి వ్యక్తికి తమ తమ దేవతలపై విశ్వాసం ఉంటుందని, ఇతరుల నమ్మకాలను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమని ఆయన పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలోని దేవాలయాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. వేములవాడ రాజన్న, భద్రాద్రి రాముడు, కొండగట్టు ఆంజనేయ స్వామి సహా అన్ని ఆలయాల పట్ల తనకు గౌరవం, విశ్వాసం ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగతంగా తనకు శివుడు ఆరాధ్య దైవమని ఆయన పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాలను ప్రభుత్వం గౌరవిస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు.

సీఎం చంద్రబాబు జిల్లాల బాట.. 5 రోజుల షెడ్యూల్ ఖరారు

మొదటి పేజీ తరువాయి – ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టడంతో పాటు, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆయా జిల్లాల్లోనే బస చేయనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

పింఛన్ల పంపిణీతో మొదలు..

జులై 1వ తేదీన తన పర్యటనను సంక్షేమ కార్యక్రమంతో ప్రారంభించనున్నారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలంలో పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారు. అనంతరం అదే రోజు తిరుపతి జిల్లా శ్రీ సిటీకి చేరుకుంటారు. అక్కడ ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హీరో మోటో కార్ప్ ఏర్పాటు చేయనున్న గ్లోబల్ పార్ట్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తారు. సుమారు రూ.750 కోట్ల పెట్టుబడితో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుండటం గమనార్హం. కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు తిరుపతిలోనే బస చేస్తారు.

రాయలసీమ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

జులై 2వ తేదీన తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్" (ఎడీ + =రావీ +) ను ప్రారంభిస్తారు. అదే రోజు సాయంత్రం తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో జరిగే జీఎస్‌డీపీ కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌కు హాజరవుతారు. ఈ కీలక సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యులతో పాటు ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యులు కూడా పాల్గొననున్నారు. రెండో రోజు రాత్రి కూడా సీఎం తిరుపతిలోనే బస చేస్తారు. పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టంగా జులై 3వ తేదీన కడప జిల్లా పర్యటన ఉండనుంది. రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన స్టీల్ ప్లాంట్ పనులకు జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లెలో ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారు. రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను లాంఛనంగా ప్రారంభించి, ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి బాటలు వేయనున్నారు.

సొంత నియోజకవర్గంలో మూడు రోజులు

స్టీల్ ప్లాంట్ పనులను ప్రారంభించిన అనంతరం, చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పంకు బయలుదేరి వెళతారు. జులై 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు కుప్పంలోనే ఉండి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. నియోజకవర్గ ప్రజలతో మమేకమై, స్థానిక సమస్యలను తెలుసుకుంటారు. మూడు రోజుల కుప్పం పర్యటన ముగించుకుని జులై 5వ తేదీన తిరిగి అమరావతికి చేరుకుంటారు. ఈ ఐదు రోజుల పర్యటన ద్వారా ఒకేసారి సంక్షేమం, పారిశ్రామిక అభివృద్ధి, నియోజకవర్గ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.

అమెరికా దాచిన నిజం?.. ఇరాన్ దాడులతో భారీ నష్టం!

మొదటి పేజీ తరువాయి – భవిష్యత్తుపై పెంటగాన్ పునరాలోచిస్తున్నట్లు తెలుస్తోంది. 'వాల్ స్ట్రీట్ జర్నల్' కథనం ప్రకారం.. ఫిబ్రవరి చివరి నుంచి జూన్ మధ్య జరిగిన ఇరాన్ దాడుల్లో పశ్చిమాసియాలో కనీసం 20 అమెరికా సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా బహ్రెయిన్‌లో ఉన్న అమెరికా నౌకాదళ ప్రధాన స్థావరం 'నేవల్ సపోర్ట్ యాక్టివిటీ'కు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ దాడుల్లో కమాండ్ హెడ్‌క్వార్టర్స్‌తో పాటు డజనుకు పైగా భవనాలు, రెండు శాటిలైట్ కమ్యూనికేషన్ టెర్మినల్స్ దెబ్బతిన్నట్లు నివేదిక పేర్కొంది. దాడుల సమయంలో ఎక్కువ మంది సిబ్బందిని ముందుగానే తరలించినందున ప్రాణనష్టం జరగలేదని అమెరికా సైన్యం తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో బహ్రెయిన్‌లోని స్థావరాన్ని పునర్వ్యవస్థీకరించడం, కువైట్, సౌదీ అరేబియాల్లో ఉనికిని తగ్గించడం, ఇరాన్ క్షిపణుల పరిధికి దూరంగా కొన్ని సైనిక కార్యకలాపాలను పశ్చిమ ప్రాంతాలకు తరలించే అంశాలను పెంటగాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే భూగర్భ కమాండ్ కేంద్రాల ఏర్పాటుపైనా చర్చ జరుగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. నష్టపోయిన భవనాల పునర్నిర్మాణానికే సుమారు 400 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.3,400 కోట్లు) ఖర్చవుతుందని అంచనా. అయితే శిథిలాల తొలగింపు, అదనపు భద్రతా ఏర్పాట్ల ఖర్చు ఇందులో లేదని పేర్కొంది. ఇదే సమయంలో 'సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్' అంచనా ప్రకారం ఈ యుద్ధం వల్ల మొత్తం వ్యయం సుమారు 40 బిలియన్ డాలర్లకు చేరగా, అందులో 2.2 నుంచి 5.1 బిలియన్ డాలర్ల వరకు అమెరికా సైనిక స్థావరాలకే నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది.

స్టాలిన్‌కు షాకిచ్చిన వైకో.. ఆయనకు ఝలక్ ఇచ్చిన సొంత పార్టీ నేతలు

మొదటి పేజీ తరువాయి – వైకో నేతృత్వంలోని ఎండీఎంకే తప్పుకున్న 24 గంటల వ్యవధిలోనే ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఎండీఎంకేకు చెందిన 150 మందికి పైగా ముఖ్య నేతలు, జిల్లా కార్యదర్శులు, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు ఆదివారం డీఎంకే గూటికి చేరారు. చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం 'అన్నా అరివాలయం'లో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ సమక్షంలో వీరంతా పార్టీలో చేరారు. వీరిలో శివగంగైకి చెందిన పులవర్ ఎస్. సేవంతియప్పన్, తిరువళ్లూరుకు చెందిన టి.ఆర్.ఆర్.సెంగుట్టువన్, ప్రచార కార్యదర్శి తిరుపరంకుండ్రం అళగుసుందరం, విరుదునగర్‌కు చెందిన ఆర్.ఎం.ఎస్. శేఖర్ వంటి ఎండీఎంకే అగ్రనేతలు ఉన్నారు. వీరితో పాటు డాక్టర్ అంబేద్కర్ లా యూనివర్సిటీకి చెందిన 40 మంది విద్యార్థి నేతలు కూడా డీఎంకేలో చేరడం గమనార్హం. ఈ ఆకస్మిక వలసలతో శివగంగై, తిరువళ్లూరు, విరుదునగర్, తిరుపూర్ వంటి కీలక జిల్లాల్లో డీఎంకే తన సంస్థాగత బలాన్ని మరింత పెంచుకుంది. అంతకుముందు శనివారం జరిగిన జనరల్ కౌన్సిల్ సమావేశంలో.. డీఎంకేతో ఉన్న తొమ్మిదేళ్ల బంధాన్ని తెంచుకుంటున్నట్లు ఎండీఎంకే ప్రకటించింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రజాతీర్పుకు వ్యతిరేకంగా, అన్నాడీఎంకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు డీఎంకే తెరవెనుక రాజకీయ ఒప్పందాలు చేసుకుందని ఎండీఎంకే తీవ్ర ఆరోపణలు చేసింది. కూటమిలో తమకు తీవ్ర అవమానాలు జరిగాయని వైకో ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఒంటరిగానే నిర్ణయాలు తీసుకుంటామని, రాబోయే ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వానికి మద్దతు ఇస్తామని ప్రకటించారు. అయితే ఎండీఎంకే చేసిన ఆరోపణలను డీఎంకే తీవ్రంగా ఖండించింది.

బంగారం కొనుగోళ్లు తగ్గించారు.. ప్రజలకు మోదీ ధన్యవాదాలు


మొదటి పేజీ తరువాయి – కొనుగోళ్లు తగ్గించడంతో పాటు ఇంధనాన్ని పొదుపు చేసిన భారతీయులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ప్రసారమైన 135వ 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ సంక్షోభ సమయంలో ప్రజలు కనబరిచిన ఈ సహకారం దేశ ఐక్యతకు, శక్తికి నిదర్శనమని కొనియాడారు. ప్రస్తుతం సీషెల్స్ పర్యటనలో ఉన్న ప్రధాని, అక్కడి నుండే ఈ కార్యక్రమం ద్వారా దేశప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనేక కుటుంబాలు నూతన బంగారు ఆభరణాల కొనుగోళ్లకు దూరంగా ఉండి, వివాహ వేడుకలకు పాత బంగారాన్నే పునర్వినియోగించడం అభినందనీయమన్నారు. అలాగే, అనేకమంది తమ విదేశీ పర్యటనలను వాయిదా వేసుకోవడం, కార్‌పూలింగ్ పాటించడం మరియు మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థలను ఆశ్రయించడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేశారని ప్రశంసించారు. ఈ సామూహిక కృషి అంతర్జాతీయ వేదికపై భారతదేశ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జూన్ మాసంలో రక్షణ రంగంలో దేశం సాధించిన విజయాలను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అహ్మదాబాద్‌లో నిర్వహించిన వరల్డ్ యోగా ఆసనా ఛాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారులు కనబరిచిన అద్భుత ప్రతిభను ఆయన అభినందించారు. ఈ పోటీలలో భారత్ 102 స్వర్ణాలతో పాటు మొత్తం 114 పతకాలు సాధించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ద్వీప దేశాల అభివృద్ధికి భారత్ అందిస్తున్న తోడ్పాటుకు గుర్తింపుగా, సీషెల్స్‌లో ప్రధాని 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' పురస్కారాన్ని అందుకున్న విషయం తెలిసిందే.

జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సులో పాల్గొన్న సీతక్క



మొదటి పేజీ తరువాయి – 100 శాతం వేతనాల విధానం కొనసాగించాలని, మెటీరియల్ కాంపోనెంట్‌కు 75 శాతం కేంద్ర వాటా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పీఎం ఆవాస్ యోజన కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో కేటాయింపులు లేవని... ఆ పథకం కింద తక్షణమే గృహాలు మంజూరు చేయాలని సీతక్క కోరారు. పీఎంజీఎస్‌వై రోడ్లకు అటవీ అనుమతులు ప్రధాన అడ్డంకిగా ఉన్నాయని, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశామని తెలిపారు. తెలంగాణలో జల్ సంచార్ విభాగంలో 13 జాతీయ అవార్డులు సాధించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు.

ఇక్కడున్నది మోదీ-చంద్రబాబు-పవన్ అని గుర్తుంచుకోవాలి



మొదటి పేజీ తరువాయి – జనసేన అధినేత పవన్ కల్యాణ్ హుషారుతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి చారిత్రక విజయాన్ని అందించారని, ప్రస్తుతం ఆ ప్రజాదరణ మరింత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమిదే ఘనవిజయమని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పల్లెలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, కనీస సౌకర్యాల కల్పనకు కూడా నిధులు లేని దుస్థితి నెలకొందని విమర్శించారు. గత ఐదేళ్లలో కేవలం 880 కిలోమీటర్ల సీసీ రోడ్లు మాత్రమే నిర్మిస్తే, తమ ప్రభుత్వం కేవలం రెండేళ్ల వ్యవధిలోనే 6,500 కిలోమీటర్ల రోడ్లను నిర్మించిందని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం, ఖాళీ ఖజానా ఉన్నప్పటికీ, 'సూపర్ సిక్స్' వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు రెండో దశను పూర్తి చేసి ఉదయగిరి నియోజకవర్గానికి సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

రాముడు-శివుడిపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

మొదటి పేజీ తరువాయి – ఉత్తర, దక్షిణ భారతదేశ ప్రజల మధ్య మత, రాజకీయ పరమైన గుర్తింపులపై ఆయన చేసిన విశ్లేషణ పెద్ద వివాదానికి దారితీసింది. రాజకీయ లబ్ధి కోసం రేవంత్ రెడ్డి సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ తీవ్రంగా విమర్శించింది.

ఏం జరిగిందంటే..!

జాతీయ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక మీడియా కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి, బీజేపీ నినాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతలు పదే పదే 'జై శ్రీరామ్' అని ఎందుకు అంటారని, అదే తరహాలో 'హర హర మహాదేవ్' అని ఎందుకు నినదించరని ఆయన ప్రశ్నించారు. "మేం ద్రావిడులం. ఇక్కడి (ఉత్తర భారతదేశం) ప్రజలు ఆర్యులు. మేం శివ భక్తులం, ఇక్కడి ప్రజలు శ్రీరాముడి భక్తులు. బీజేపీ రాముడిని దొంగిలించింది. అది ఒక భావోద్వేగం. మోదీ గారు 'హర హర మహాదేవ్' అని ఎందుకు అనరు? బీజేపీ నేతలు వేదికపై ఆ నినాదం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా? వాళ్లు కేవలం 'జై శ్రీరామ్' అంటారు. మేం 'హర హర మహాదేవ్' అంటే వారికి నచ్చదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. శివుడిని 'పేదల దేవుడు' అని, రాముడిని 'ధనవంతుల దేవుడు' అని అభివర్ణించిన ఆయన, ఇద్దరు దేవుళ్లను ప్రజలు ఆరాధిస్తారని కూడా స్పష్టం చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు, సామాజిక గుర్తింపుల మధ్య విస్తృతమైన తేడాలు ఉన్నాయనే వాదనకు బలం చేకూర్చే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తీవ్రంగా స్పందించిన బీజేపీ

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే హిందువులను విభజించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. "రాహుల్ గాంధీ సూచనల మేరకు, హిందువులను విభజించడానికి కొత్త మార్గం కనుగొనే ప్రయత్నంలో భాగంగానే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు" అని ప్రదీప్ భండారీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీని 'ఆధునిక ముస్లిం లీగ్ కాంగ్రెస్' అని అభివర్ణించిన ఆయన, రాముడు, శివుడి అనుచరుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ఫలించవని హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అనేక మతపరమైన, ఆలయ సంబంధిత కార్యక్రమాలను వ్యతిరేకించిందని ఆయన గుర్తుచేశారు. "సోమనాథ్ ఆలయ నిర్మాణాన్ని, కాశీ విశ్వనాథ్ ధామ్ కారిడార్‌ను కాంగ్రెస్ వ్యతిరేకించిన విషయం దేశం మరిచిపోలేదు. 2018లో 'హర హర మహాదేవ్' అని నినదించినందుకు ముగ్గురు పార్టీ కార్యకర్తలను సస్పెండ్ చేసింది" అని భండారీ ఆరోపించారు. బీజేపీ నేతలు 'హర హర మహాదేవ్' అని నినదించరన్న రేవంత్ వాదనను ఆయన తోసిపుచ్చారు. "ప్రధాని మోదీ 'జై శ్రీరామ్'తో పాటు 'హర హర మహాదేవ్' అని కూడా నినదించే ఏకైక ప్రధానమంత్రి. లంకకు వెళ్లే ముందు శ్రీరాముడు స్వయంగా మహాదేవుడికి పూజలు చేశాడని రామాయణంలోని లంకాకాండలో ఉంది. ఓటు బ్యాంకు రాజకీయాలు చేసేవారికి ఈ విషయం కూడా తెలియదు" అని ఆయన ఎద్దేవా చేశారు. మొత్తంగా రేవంత్ వ్యాఖ్యలు బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధానికి దారితీశాయి.

బుల్లెట్ ట్రైన్ పేరుతో రియల్ ఎస్టేట్ దందా



మొదటి పేజీ తరువాయి – ఎస్టేట్ కుంభకోణానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తమ పార్టీ అభివృద్ధికి గానీ, బుల్లెట్ ట్రైన్‌కు గానీ వ్యతిరేకం కాదని, కానీ దాని ముసుగులో రైతుల భూములను లాక్కోవాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. శంషాబాద్ విమానాశ్రయం వద్ద వేల ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండగా, తరతరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న బహదూర్‌పల్లి వ్యవసాయ భూములను ఎందుకు సేకరిస్తున్నారని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఒక రైల్వే స్టేషన్ కోసం వెయ్యి ఎకరాలు అవసరమా? అని నిలదీశారు. రైతుల భూములపై సుమారు 4,000 మంది పోలీసులను మోహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "ప్రభుత్వం వద్ద సరైన పత్రాలు ఉంటే వాటిని రైతులకు చూపించాలి, అంతేకానీ పోలీసులను పెట్టి భయపెట్టడం ఎందుకు?" అని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. "ఏడాదిన్నరలో మీ ఆశీస్సులతో కేసీఆర్ తిరిగి అధికారంలోకి వస్తారు. మీ పట్టాలు మీకే ఇప్పిస్తాం. మీకోసం హైకోర్టుకు వెళ్లిన కార్తీక్ రెడ్డి ద్వారానే మీకు పట్టాలు అందేలా చూస్తాం," అని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులు అధైర్యపడొద్దని, ఐక్యంగా ఉండాలని సూచించారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ రాజకీయంగా, న్యాయపరంగా అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

జర్నలిస్టుల పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని

విజయవంతం చేయాలని పిలుపు



కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 30 (విజన్ పక్షం దినపత్రిక): ప్రభుత్వాలు ఎన్ని మారినా జర్నలిస్టులకు కనీస సౌకర్యాలు కల్పనలో విఫలమయ్యాయి. ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా జర్నలిస్టులకు మెరుగైన ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నగదు రహిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్)(ఖఐజేజీ)రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగా మొదటగా అక్టోబర్ 2 న గాంధీ జయంతి రోజు అన్ని జిల్లా కేంద్రాల్లో పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించి వారం రోజుల పాటు అనగా 8వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అందరూ పోస్ట్ కార్డ్ పై డిమాండ్లను రాసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి పోస్ట్ చెయ్యాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే)రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకట్ ఆదేశాల మేరకు టీయుడబ్లుజె హెచ్143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సుగ్రీవుడు ముదిరాజ్ పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మరియు జిల్లా నాయకులు హాజరుకానున్నందున నియోజకవర్గంలోని జర్నలిస్టులంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సుగ్రీవుడు ముదిరాజ్ కోరారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ

ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ



ఇంచార్జ్ రసమల్ల యాదగిరి మాదిగ అధ్యక్షతన సూరారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అండ్ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ స్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థాగత నిర్మాణం లో భాగంగాకుత్బుల్లాపూర్ మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నికున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా ఇంచార్జ్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ హాజరయ్యి నూతన కార్యవర్గ సభ్యులను ప్రకటించారు.ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా కొప్పుల దేవరాజు మాదిగ,ఎం ఎస్ పి పార్టీ మండల అధ్యక్షులుగా మంచాలకట్ట నాగేశ్వరరావు మాదిగ,అధికార ప్రతినిధిగా నంతూర్ శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బుర్రి పాండు మాదిగ లు ఎన్నుకోబడ్డారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ సమన్వయ కర్తగా సమావేశాన్ని నిర్వహణ సజావుగా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జాతీయ నాయకులు కేశపాగ రామచందర్ మాదిగ, సిలువేరు శ్రీనివాస్ మాదిగ ఇస్రం రమేష్,విజయ్ కుమార్,ప్రసాద్, మహిళా నాయకురాలు జిల్లా ఇంచార్జ్ నడిమిదొడ్డి సలోమీ మాదిగ జిల్లా అధ్యక్షురాలు అంబికా మాదిగ తదితరులు పాల్గొన్నారు...

తాళ్లపల్లిలో అమెజాన్ సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు

నూతన తరగతి గదులు, అంగన్‌వాడీ, భవిత కేంద్రం, ఌ+ రిసోర్స్ సెంటర్, డైనింగ్ హాళ్ల ప్రారంభం



చేవెళ్ల నియోజకవర్గం । సెప్టెంబర్ 30 । విజన్ పక్షం: షాబాద్ మండలం తాళ్లపల్లి గ్రామంలో గ్రామీణ మౌలిక వసతులకు మరో ముందడుగు పడింది. అమెజాన్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పాఠశాల తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రం, ఌ+ రిసోర్స్ సెంటర్, భవిత కేంద్రం, డైనింగ్ హాళ్లను చేవెళ్ల నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు సంస్థలు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. నూతన తరగతి గదులు, డైనింగ్ హాళ్లు, అంగన్‌వాడీ మరియు ఇతర సదుపాయాలు విద్యార్థులు, చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. విద్యా వసతులతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాలకు రిసోర్స్ సెంటర్, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు భవిత కేంద్రం ఏర్పాటు చేయడం గ్రామ సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తాళ్లపల్లి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి సహకరిస్తున్న అమెజాన్ సంస్థ ప్రతినిధులకు, గ్రామపంచాయతీకి ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు తోడుగా సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, మహిళా సాధికారత, బాలల సంక్షేమం వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టడం వల్ల స్థానిక ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అమెజాన్ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు సమ్మిళిత విద్యపై అవగాహన





శంషాబాద్, సెప్టెంబర్ 30 (విజన్ పక్షం): దివ్యాంగ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి తల్లిదండ్రులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌లో దివ్యాంగ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సమ్మిళిత విద్యపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి, ప్రత్యేక అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్మయి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు అందుతున్న ప్రభుత్వ పథకాలు, ఉపకార వేతనాలు, సహాయ పరికరాలు, విద్యా సౌకర్యాలపై తల్లిదండ్రులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాలల్లో దివ్యాంగ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక బోధనా పద్ధతులతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను ధైర్యంగా పాఠశాలలకు పంపించి, వారి విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించాలని కోరారు. అలాగే దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన శిక్షణ, సేవలను అందించేందుకు ‘దివ్యాంగ సారథి’ వెబ్‌సైట్ ద్వారా ప్రత్యేక నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు వివరించారు. నమోదు విధానం, అందుబాటులో ఉన్న సేవలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పునరావాస కేంద్రం సమన్వయ అధికారి పి. రమేష్, సాజిత ఇవాంజుల్, దివ్యాంగ సారథి ప్రాజెక్టు నిర్వాహకులు, జిల్లా సమాజ సమీకరణ అధికారి, సమన్వయకర్త బత్తిని వెంకటేష్, మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి, సువర్ణతో పాటు ఉపాధ్యాయులు, ప్రత్యేక విద్యా బోధకులు, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మొయినాబాద్ మున్సిపాలిటీలో ఏసీబీ కలకలం!

75 వేల లంచం కేసులో టౌన్ ప్లానింగ్ అధికారి వాణి,

సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ పట్టివేత



సెప్టెంబర్ 30 । (విజన్ పక్షం) చీఫ్ ఎడిటర్ ఎల్గని రాజేశ్వర్ గౌడ్: మొయినాబాద్ మున్సిపాలిటీలో లంచం వ్యవహారం కలకలం రేపింది. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు రూ.75 వేల లంచం డిమాండ్ చేసి, ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా మున్సిపాలిటీకి చెందిన టౌన్ ప్లానింగ్ అధికారి గుండు వాణి, సీనియర్ అసిస్టెంట్ ఎలమోని సుదర్శన్ ఏసీబీకి చిక్కినట్లు అధికారులు తెలిపారు. ఏసీబీ వివరాల ప్రకారం.. నిర్మాణంపై నోటీసులు లేదా ఇతర చర్యలు తీసుకోకుండా ఉండేందుకు రూ.75 వేలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని సుదర్శన్ ద్వారా స్వీకరించేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ సిటీ రేంజ్--2 గంగసాని శ్రీధర్ బృందం పక్కా ప్రణాళికతో వల పన్నింది. మున్సిపల్ కార్యాలయం సమీపంలో సుదర్శన్ నగదు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. రూ.75 వేల నగదును స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అనంతరం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.

లంచం ఆరోపణలపై మున్సిపాలిటీలో అంతర్గత విచారణకు డిమాండ్

ఒక నిర్మాణంపై చర్యలు నిలిపివేయడానికి లంచం డిమాండ్ చేసిన వ్యవహారం వెలుగులోకి రావడంతో మొయినాబాద్ మున్సిపాలిటీలో భవన అనుమతులు, టౌన్ ప్లానింగ్ ఫైళ్లు, నోటీసులు, అక్రమ నిర్మాణాలపై గతంలో తీసుకున్న చర్యలను ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో మున్సిపాలిటీలో మరికొందరు అధికారులపై కూడా గతంలో లంచాల ఆరోపణలు ఉన్నాయని కొందరు ఆరోపిస్తున్నారు. అయితే ఆ ఆరోపణలకు స్వతంత్ర ధృవీకరణ లభించలేదు. అందువల్ల సంబంధిత అధికారులు, సిబ్బంది పాత్రపై అధికారిక విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాల్సిన అవసరం ఉంది.

కమిషనర్ పాత్రపై కూడా విచారణ జరపాలా?

ఈ వ్యవహారం నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ జాకీర్ అహ్మద్‌కు ఈ వ్యవహారం గురించి ముందస్తు సమాచారం ఉందా? అధికారులపై పర్యవేక్షణ ఎలా జరిగింది? అనే ప్రశ్నలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. కొంతమంది స్థానికులు కమిషనర్‌కు తెలిసే ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నప్పటికీ, ఈ ఆరోపణలు ప్రస్తుతం నిర్ధారణ కాలేదు. కాబట్టి సంబంధిత రికార్డులు, ఫైళ్ల కదలిక, అధికారుల మధ్య జరిగిన అధికారిక కమ్యూనికేషన్‌ను పరిశీలించి వాస్తవాలను తేల్చాలని వారు కోరుతున్నారు.

హైకోర్టు ఆదేశాలతో టౌన్ ప్లానింగ్ అధికారులు రంగంలోకి

19.27 ఎకరాల నిర్మాణాలపై ఇరుపక్షాలకు నోటీసులు



శంషాబాద్, సెప్టెంబర్ 30 (విజన్ పక్షం): శంషాబాద్ పరిధిలోని 19.27 ఎకరాల భూముల్లో చేపట్టిన నిర్మాణాల వ్యవహారం మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణాలు జరిగాయా? అనే అంశాలపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు విచారణకు శ్రీకారం చుట్టారు. ఈ వ్యవహారంపై జి. భాస్కర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా, ఆయన దాఖలు చేసిన డబ్ల్యూ.పీ. నం.25805/2026పై విచారణ జరిపిన న్యాయస్థానం.. సంబంధిత అధికారులు ఇరుపక్షాల వాదనలు, రికార్డులను పరిశీలించి చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల అమలులో భాగంగా జీహెచ్ఎంసీ శంషాబాద్ సర్కిల్--18 టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు రంగంలోకి దిగారు. సర్వే నంబర్లు 48, 49, 60, 61, 63, 84, 85, 86, 87, 88, 89 పరిధిలోని భూములకు సంబంధించిన రికార్డులు, నిర్మాణ అనుమతులపై అధికారులు దృష్టి సారించారు.

ఇరుపక్షాలకు నోటీసులు

పిటిషనర్ జి. భాస్కర్ రెడ్డి, మరోవైపు ఎం/ఎస్ ఆశీత ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధి మెల్లంపూటి మధుకు అధికారులు నోటీసులు జారీ చేశారు. తమ వాదనలకు మద్దతుగా ఉన్న భూ రికార్డులు, నిర్మాణ అనుమతులు, ఇతర ఆధారాలతో విచారణకు హాజరుకావాలని సూచించారు. ట్యాంక్ బండ్ రోడ్డులోని జీహెచ్ఎంసీ కమిషనర్ ఛాంబర్‌లో సంబంధిత రికార్డులతో హాజరై తమ వాదనలు వినిపించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

ఆధారాల పరిశీలన తర్వాతే తుది నిర్ణయం

ఇరుపక్షాలు సమర్పించే పత్రాలు, రికార్డులు, నిర్మాణ అనుమతులను పరిశీలించిన అనంతరం చట్టం, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం జారీ చేసిన నోటీసులు తుది నిర్ణయం కాదని, హైకోర్టు ఆదేశాల మేరకు జరుగుతున్న విచారణ ప్రక్రియలో భాగమేనని అధికారులు స్పష్టం చేశారు. ఇరుపక్షాల వాదనలు, రికార్డుల పరిశీలన పూర్తయిన తర్వాతే ఈ వ్యవహారంపై తుది నిర్ణయం వెలువడనుంది.

ఘనంగా ప్రోఆర్క్ 20వ వార్షికోత్సవ వేడుకలు

ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటా రంగాల్లో

భవిష్యత్ ఆవిష్కరణలకు ప్రాధాన్యం



శంషాబాద్, సెప్టెంబర్ 30, విజన్ పక్షం: డేటా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మైక్రోసాఫ్ట్ టెక్నాలజీలు, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌తో ఆధునికీకరణ, భద్రత, వ్యాపార వృద్ధికి సేవలందిస్తున్న ప్రముఖ సాంకేతిక సంస్థ ప్రోఆర్క్ 20వ వార్షికోత్సవ వేడుకలను శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లోని సెరీన్ రిసార్ట్స్ అండ్ కన్వెన్షన్స్‌లో ఘనంగా నిర్వహించింది. రెండు రోజుల పాటు జరిగిన వేడుకల్లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రోఆర్క్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ సంతోష్ కావేటి మాట్లాడుతూ.. రెండు దశాబ్దాల క్రితం బలమైన నమ్మకంతో ప్రారంభమైన ప్రోఆర్క్ ప్రయాణం నేడు సాంకేతిక రంగంలో కీలక స్థాయికి చేరుకుందని తెలిపారు. క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ నుంచి ఏఐ వరకు వచ్చిన సాంకేతిక మార్పులకు అనుగుణంగా సంస్థ ముందుకు సాగుతోందన్నారు. ప్రోఆర్క్ 20 ఏళ్ల ప్రస్థానంలో ఉద్యోగుల నిబద్ధత, క్లయింట్ల విశ్వాసం, మైక్రోసాఫ్ట్ వంటి భాగస్వామ్య సంస్థల సహకారం కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఐను ప్రయోగ దశ నుంచి వాస్తవ వినియోగంలోకి తీసుకువస్తున్న నేపథ్యంలో వ్యాపారాలను సురక్షితంగా ఉంచుతూ దీర్ఘకాలిక ఫలితాలను అందించడమే లక్ష్యమన్నారు. వేడుకల్లో మైక్రోసాఫ్ట్ ఏఐ విభాగం ప్రతినిధులు సందీప్ శ్రీవాస్తవ, ప్రేరణ నాయక్ కీనోట్ సెషన్‌లో పాల్గొని ఏఐలో వస్తున్న నూతన మార్పులు, ఆవిష్కరణలు, భవిష్యత్ అవకాశాలపై ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన ‘ప్రోఆర్క్ డిస్కవరీ ఎక్స్‌పీరియన్స్’ బిజినెస్ షోకేస్ ఉద్యోగులను ఆకట్టుకుంది. సంస్థ సేవలు, క్లయింట్ విజయగాథలు, సాంకేతిక ఆవిష్కరణలను ఇందులో ప్రదర్శించారు. సాయంత్రం జరిగిన గాలా వేడుకల్లో సంస్థ విజయాలను గుర్తుచేసుకుంటూ సాంస్కృతిక కార్యక్రమాలు, అవార్డులు, రివార్డులతో సందడి నెలకొంది. చివరగా ప్రోఆర్క్ సామాజిక బాధ్యత విభాగం యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్‌తో వేడుకలు ముగిశాయి. ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రాధాన్యతను చాటిచెప్పారు.

ఆర్‌జీఐఏలో రూ.24.5 కోట్ల కొకైన్ పట్టివేత

4.9 కిలోల కొకైన్ స్వాధీనం.. ఒకరి అరెస్ట్



శంషాబాద్, సెప్టెంబర్ 30 (విజన్ పక్షం): శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా కొకైన్ పట్టుబడింది. దోహా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఓ భారతీయ ప్రయాణికుడి నుంచి సుమారు రూ.24.5 కోట్ల విలువైన 4.9 కిలోల కొకైన్‌ను డీఆర్ఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. డీఆర్ఐ అధికారులకు అందిన ముందస్తు సమాచారంతో ప్రయాణికుడిపై నిఘా పెట్టారు. విమానాశ్రయంలో అతని క్యాబిన్ బ్యాగేజీని తనిఖీ చేయగా ఏడు చాక్లెట్ ట్యూబ్‌లు అనుమానాస్పదంగా కనిపించాయి. వాటిని పరిశీలించగా చాక్లెట్ల మధ్యలో దాచిన 207 అండాకారపు క్యాప్సూల్స్ బయటపడ్డాయి.క్యాప్సూల్స్‌లోని తెల్లటి పొడి పదార్థాన్ని నార్కోటిక్ డ్రగ్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా కొకైన్‌గా నిర్ధారణ అయినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 4.9 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై ఎన్‌డీపీఎస్ చట్టం--1985 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కొకైన్ ఎక్కడి నుంచి వచ్చింది? హైదరాబాద్‌లో ఎవరికి అందజేయాల్సి ఉంది? దీని వెనుక అంతర్జాతీయ మాదకద్రవ్యాల ముఠా ప్రమేయం ఉందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

అక్టోబర్ 1 నుంచి ‘మీడియేషన్

ఫర్ ది నేషన్ 3.0’ ప్రత్యేక డ్రైవ్


-- రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కర్ణకుమార్ ప్రకటన.



రంగారెడ్డి, సెప్టెంబర్ 30(విజన్ పక్షం) రంగారెడ్డి: దేశంలో పేరుకుపోయిన కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది అక్టోబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు ‘మీడియేషన్ ఫర్ ది నేషన్ 3.0’ అనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కర్ణకుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు (లిటిగంట్స్), న్యాయవాదులు మరియు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ డ్రైవ్ ద్వారా ముఖ్యంగా వైవాహిక వివాదాలు, కుటుంబ తగవులు, వాణిజ్య మరియు ఆర్థిక వివాదాలు, అలాగే ఆస్తి, భూ వివాదాలను మధ్యవర్తిత్వం (మధ్యవర్తుల) ద్వారా పరిష్కరించడం జరుగుతుంది. ఈ వివాదాల పరిష్కారానికి మీడియేషన్ సెంటర్ ద్వారా ప్రత్యేకంగా మీడియేటర్లను నియమిస్తారు. వీరికి ముందస్తుగా 40 గంటల పాటు ప్రత్యేక శిక్షణ అందిస్తారు. ప్రస్తుతం దేశంలో దాదాపు 4 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. సాధారణ న్యాయస్థానాల ద్వారా వీటి పరిష్కారానికి సంవత్సరాల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో మీడియేటర్ల కౌన్సెలింగ్ ద్వారా ఇరు పక్షాలకు ఆమోదయోగ్యమైన రీతిలో సమయం, డబ్బు ఆదా అయ్యేలా కేసులను త్వరగా సెటిల్ చేసుకోవచ్చని చైర్మన్ వివరించారు. న్యాయవాదులు, కక్షిదారులు పరస్పర అంగీకారంతో కేసులను ముగించుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పవన్ కుమార్ పాల్గొన్నారు.

బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా

అధికారులనుసన్మానించింది బాలాపూర్, సెప్టెంబర్ 30(విజన్ పక్షం): బాలాపూర్ గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా, ఉత్సవాల నిర్వహణలో విశేష సహాయ సహకారాలు అందించిన వివిధ శాఖల అధికారులను బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఘనంగా సన్మానించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, భద్రతా చర్యల్లో అధికారులు చూపిన చొరవ ఎంతో ప్రశంసనీయమని సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులైన టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ, ఐఏఎస్ జితేష్ పాటిల్, శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ, రంగారెడ్డి జోన్ సీఈ ఎల్. గోపయ్య, రాజేంద్రనగర్ సర్కిల్ ఎస్ఈ రవి ప్రసాద్, కందుకూరు డీఈ పి. గోపాల కృష్ణ, మామిడిపల్లి సబ్ డివిజన్ ఏడీఈ జె. శంకర్ లను బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ శ్రీ కల్లెం నిరంజన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేశారు. ఉత్సవాల విజయవంతానికి శ్రమించిన ప్రతి ఒక్కరికీ, ప్రభుత్వ శాఖల అధికారులకు సమితి తరపున ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు సామ్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంగేటి సుధాకంమహేశ్వరం / రంగారెడ్డి రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఇప్పట్నుంచే సమాయత్తం కావాలని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన గ్రాడ్యుయేట్లు అందరితోనూ ఓట్లను పెద్ద ఎత్తున నమోదు చేయించే బాధ్యతను కార్యకర్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లెలగూడలోని సామ యాదిరెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన ‘మహబూబ్‌నగర్ -- హైదరాబాద్ -- రంగారెడ్డి’ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల మహేశ్వరం నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నియోజకవర్గంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతి ఒక్కరినీ గుర్తించి, అర్హత ఉన్న వారందరి ఓట్లను నమోదు చేయించేలా కార్యకర్తలు ప్రత్యేక కృషి చేయాలి. అదే స్ఫూర్తి పునరావృతం కావాలి: గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్యకర్తలందరి కృషితో సురభి వాణీదేవిని గెలిపించుకున్నామని, అదే పోరాట స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లోనూ సమన్వయంతో పనిచేయాలి.



పోటీలో అభ్యర్థి ఎవరైనా సరే.. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి.ఈ సన్నాహక సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహేశ్వరం నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భారతీయు పర్యాటకులకు బడ్జెట్ ఫ్రెండ్లీ విదేశీ యాత్రలు..

వీసా లేకుండానే ఆ దేశాలను సందర్శించవచ్చట!











ప్రస్తుత పోటీ ప్రపంచంలో పనిభారం, ఒత్తిడి నుంచి కాస్తా ఉపసమనం పొందేందుకు విహార యాత్రలు, విదేశీ పర్యటనలకు వెళ్లాలని చాలా మంది అనుకుంటుంటారు. కానీ వాటికి అయ్యే ఖర్చులు, బడ్జెట్ పరిమితుల చూసి వారి ప్రయాణాలను వాయిదా వేస్తుంటారు. అయితే, ఇలా విదేశీ యాత్రలకు వెళ్లాలనుకునే భారతీయ ప్రయాణికులు ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే ప్రపంచంలోని ఈ అద్భుతమైన దేశాలను సందర్శించవచ్చు. ఇటీవలి ట్రావెల్ గైడ్‌లు, పర్యాటక రంగ నిపుణుల తెలిపిన వివరాల ప్రకారం. ప్రపంచంలోని కొన్ని దేశాలు భారతీయులకు తక్కువ ఖర్చుతో తమ దేశల సందర్శనకు వీలు కలిపిస్తున్నాయి. వీటితో పాటు వీసా ప్రక్రియలను కూడా సులబతరం చేశాయి. అక్కువ ఖర్చుతో ప్రయాణ అనుభవానలు అందుబాటులోకి తెచ్చిన దేశాల్లోథాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, శ్రీలంక ఉన్నాయి భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభవన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట. భారతీయ పర్యాటకులు బడ్జెట్‌లో మంచి పర్యాటక అనుభవన్ని పొందాలనుకుంటే భూటన్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు టూరిస్ట్ గైడ్‌లు. ఈ దేశంలో పర్యాటకులు స్వచ్ఛమైన పర్యావరణాన్ని ఆస్వాధించవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు ఈ దేశంలోకి వీసా లేకుండానే ప్రవేశించవచ్చట. దీంతో పాటు ఇక్కడి సుందరమైన ప్రదేశాల్లో రవాణా ఖర్చులు, నివాస గృహాలు కూడా తక్కువ ధరల్లోనే లభిస్తాయట.


భారతీయ పర్యాటకులకు తక్కువ ఖర్చుతో ప్రసిద్ధ ప్రదేశాల సందర్శనను అందుబాటులోకి తెచ్చిన మరో దేశం నేపాల్. హిమాలయ పర్వతాల సమీపంలో ఉన్న ఈ దేశం ట్రెక్కింగ్, ఆధ్యాత్మిక అన్వేషకులకు స్వర్గధామం అని చెప్పవచ్చు. అయితే, భారతీయ పర్యాటకులు చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డుతో ఎలాంటి ఆంక్షలు లేకుండా ఈ దేశంలో పర్యటించవచ్చట. ఈ దేశంలోని ప్రసిద్ధ నగరాల్లో రోజువారీ ఖర్చులు కూడా చాలా తక్కువగా ఉంటాయట. భారతీయ పర్యాటకులకు అందుబాటు ధరల్లోనే రవాణా, హోటళ్లు లభిస్తాయట.

సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు. సుందరమైన బీచ్‌లు, గొప్ప సాంస్కృతిక వారసత్వంతో భారతీయ పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోన్న దేశం థాయ్‌ల్యాండ్. ఈ దేశంలో భారతీయ పర్యాటకులు 30 రోజుల వరకు వీసా లేకుండానే పర్యటించవచ్చట. దీనితో పాటు ఈ దేశంలోని ప్రసిద్ధ ప్రదేశాల వద్ద తక్కువ ధరకే వసతి, ఆహారం లభిస్తాయట. దీంతో పర్యాటకులు ఎక్కువ ఖర్చు చేయకుండానే ఆదేశ అందాలను ఆస్వాదించవచ్చు.

వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు. వీసా లేకుండానే 30 రోజుల పాటు భారతీయ పర్యాటకులు తమ దేశంలో పర్యటించే అవకాశాన్ని కల్పిస్తున్న మరో దేశం శ్రీలంక. ఈ దేశం భారతదేశానికి కొద్ది దూరంలోనే ఉండడంతో ప్రయాణ ఖర్చు కూడా తక్కువగానే ఉంటుంది. ఈ దేశంలో ప్రశాంతమైన సముద్ర తీరాలు, ప్రాచీన శిధిలాలు, పచ్చని ప్రకృతి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని రవాణా ఖర్చులు కూడా పర్యాటకులకు అందుబాటులోనే ఉంటాయట. తక్కువ ఖర్చుతో సుందరమైన ప్రదేశాలను సందర్శించేందుకు శ్రీలంక గొప్ప ఎంపిక అని పర్యాటక ప్రేమికులు చెబుతున్నారు.

విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం. విదేశాల పర్యటనకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు తాజాగా వియత్నాం కూడా గుడ్ న్యూస్ చెప్పినట్టు తెలుస్తోంది. ఈ దేశంలో కూడా వీసా లేకుండా భారతీయులు పర్యటించేందుకు అవకాశం కలగనుంది. టూరిస్టులను ఆకర్షించే పథకంలో భాగంగా ఈ యోచనలో ఉన్నట్టు సమాచారం.

మీకు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? గుండెకు వాపు ప్రమాదం.. జాగ్రత్త!



గుండె జబ్బులు ఎవరినైనా ప్రభావితం చేయవచ్చు. నిర్లక్ష్యం చేస్తే, అది ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో రోగ నిర్ధారణ, నివారణ చర్యలు మిమ్మల్ని సురక్షితంగా ఉంచడానికి సహాయపడతాయి. నిపుణులు ఇచ్చిన ఈ క్రింది చిట్కాలను పాటించడం ద్వారా మీరు ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ముంబైలోని సర్ హెచ్.ఎన్. రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్ చంద్ర భామ్రే గుండె జబ్బు అంటే ఏమిటో వివరిస్తున్నారు?

గుండెల్లో మంట అంటే ఏమిటి?

గుండె వాపు. దీనిని మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) లేదా పెరికార్డిటిస్ (గుండె బయటి పొర వాపు) అని కూడా పిలుస్తారు. ఇది ఇన్ఫెక్షన్, ఆటో ఇమ్యూన్ రియాక్షన్ లేదా హానికరమైన పదార్థాలకు గురికావడం వల్ల గుండె పనితీరు దెబ్బతింటుంది. ఈ పరిస్థితి గుండె రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుంది. వెంటనే చికిత్స చేయకపోతే సమస్యలకు దారితీస్తుంది. ఈ పరిస్థితి ఏ వయసులోనైనా సంభవించవచ్చు. కొన్నిసార్లు జలుబు, ఫ్లూ లేదా %జూఎ×ణ%-19 వంటి వైరల్ అనారోగ్యం తర్వాత కూడా కనిపిస్తుంది.

ప్రారంభ లక్షణాలు ఏమిటి?

ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది అసాధారణ అలసట ఛాతీ నొప్పి లేదా క్రమరహిత హృదయ స్పందన పాదాలు, చీలమండలు లేదా కాళ్ళ వాపు తలతిరగడం లేదా మూర్ఛపోవడం జ్వరం లేదా ఇన్ఫెక్షన్ లక్షణాలు ఈ లక్షణాలు ఒత్తిడి లేదా అజీర్ణం వంటి ఇతర పరిస్థితులను పోలి ఉండటం వలన గందరగోళంగా ఉండవచ్చు. అయితే, గుండెల్లో మంట విషయానికి వస్తే, దానిని విస్మరించకండి. అలాగే సకాలంలో చికిత్స పొందండి. సకాలంలో చికిత్స కోలుకునే అవకాశాలను పెంచుతుంది.

లక్షణాలను ఎందుకు విస్మరించకూడదు?


ఈ గుండె వాపు గుండెను బలహీనపరుస్తుంది. రక్తాన్ని పంప్ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. చికిత్స చేయకపోతే ఇది ఈ క్రింది సమస్యలకు దారితీస్తుంది. గుండె ఆగిపోవడం, అసాధారణ గుండె లయ (అరిథ్మియా), రక్తం గడ్డకట్టడం, శాశ్వత గుండె దెబ్బతినడం, తీవ్రమైన సందర్భాల్లో, ఆకస్మిక గుండెపోటు. లక్షణాలను విస్మరిస్తే, రోగి ఆరోగ్యం క్షీణిస్తుంది. ఆ వ్యక్తి రోజువారీ కార్యకలాపాలను సులభంగా చేయలేడు. అందువల్ల ఈ పరిస్థితి ప్రాణాంతకం కావచ్చు.

గుండెల్లో మంటను నివారించడానికి చిట్కాలు:

చేతుల పరిశుభ్రతను పాటించడం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సంబంధాన్ని నివారించడం, ఫ్లూ, 19 వంటి వ్యాక్సిన్‌లపై తాజాగా ఉండటం ద్వారా ఇన్ఫెక్షన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పోషకమైన ఆహార ఎంపికలు చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, తగినంత నిద్రపోవడం. మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి. ధూమపానం, మద్యం సేవించడం, మాదకద్రవ్యాల వాడకాన్ని మానుకోండి. ఎందుకంటే ఈ పదార్థాలు గుండెను చికాకుపెడతాయి. వాపు ప్రమాదాన్ని పెంచుతాయి. మీకు ఛాతీ నొప్పి లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదురైతే, వైద్య సహాయం తీసుకోండి. ఒత్తిడి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. వాపును పెంచుతుంది. యోగా, ధ్యానం లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయండి. మీకు అధిక రక్తపోటు, మధుమేహం లేదా ఆటో ఇమ్యూన్ రుగ్మతలు ఉంటే, వాటిని సరిగ్గా నిర్వహించండి. గుండె జబ్బులను ముందుగానే గుర్తిస్తే చికిత్స చేయవచ్చు. ప్రారంభ లక్షణాలను విస్మరించవద్దు. అలాగే మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి నివారణ చర్యలు అనుసరించండి.

బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?

ఆహారం లేకుండా ఎన్ని రోజులు జీవిస్తాయి?



బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై.. స్వల్ప గాయంతో కూడా చనిపోయే కీటకాలను మీరు చాలా చూసి ఉంటారు. కానీ తల నరికిన తర్వాత కూడా 9 రోజులు బతికే ఒక కీటకం కూడా ఉంది. అదే బొద్దింక. దీని తల తెగిపోయిన తర్వాత కూడా అది దాదాపు 9 రోజులు బతికే ఉంటుంది. మరి ఎలా బతుకుతుందో తెలుసుకుందాం. బొద్దింకల మనుగడ గురించి ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. నిజానికి, ఇది ఒక అద్భుతం లేదా మాయాజాలం కాదు. కానీ బొద్దింక శరీరంలో ఉన్న ఒక ప్రత్యేక నిర్మాణం వల్ల ఇది జరుగుతుంది. బొద్దింకలు వాటి ముక్కు ద్వారా శ్వాస తీసుకోవు. వాటి శరీరంలో శ్వాస తీసుకోవడానికి చాలా చిన్న రంధ్రాలు ఉంటాయి. వాటి ద్వారా అవి గాలి పీల్చుకుంటాయి. అందుకే బొద్దింక తల నరికిన తర్వాత కూడా అది 9 రోజులు సజీవంగా ఉంటుంది.

9 రోజుల తర్వాత మరణిస్తుందా?

9 రోజులు జీవించిన తర్వాత బొద్దింక చనిపోతుంది. బొద్దింక ఆకలి కారణంగా చనిపోతుంది. ఎందుకంటే బొద్దింక ఒక వారం కంటే ఎక్కువ కాలం ఆకలి, దాహంతో తట్టుకోగలదు. బొద్దింక తలను తెగినప్పుడు అది దాదాపు 9 రోజులు ఆహారం, నీరు లేకుండా బతికే ఉంటుంది. ఆ తర్వాత చనిపోతుంది. అంటే 9 రోజుల పాటు ఎలాంటి ఆహారం లేకుండా బతికే సామర్థ్యం ఉంటుంది.

బొద్దింకలపై ప్రయోగం:

ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 20, మార్చి 4న బొద్దింకలపై ప్రయోగం నిర్వహించారు నిపుణులు. రెండు బొద్దింకలను పట్టుకుని వాటికి ఎలాంటి ఆహారం లేదా నీరు ఇవ్వకుండా ఏసీ కంటైనర్‌లో పెట్టి, ప్రతిరోజూ వాటిని గమనించారు. తొలి వారం అవి చాలా చురుకుగా ఉండి, బయటకి వచ్చేందుకు ప్రయత్నించాయి. రెండో వారం వాటి ప్రవర్తనలో చాలా తేడా కనిపించిందని తెలిపారు. తర్వాత మెల్లమెల్లగా వాటి శరీర కదలికలు తగ్గాయి. చివరికి పూర్తిగా కదలకుండా దాదాపు గాఢ నిద్రలోకి జారుకున్నట్లు అయ్యాయి. కానీ, అవి బతికే ఉన్నాయి. రెండు నెలలు బతికిన తర్వాత, ఏప్రిల్ 17న మొదటిసారి పట్టుకున్న బొద్దింక చనిపోయింది. అంటే ఆహారం లేదా నీరు లేకుండా ఈ బొద్దింక 56 రోజులు బతకగలిగింది. అలాగే, రెండో బొద్దింక మే 5న చనిపోయింది. ఇది ఆహారం లేదా నీరు లేకుండా 62 రోజులు బతికింది. బొద్దింకల శరీరాలకు బయట వైపు వాక్సీ కోటింగ్ (మైనపు పూత) ఉంటుంది. ఇది వాటి శరీరం నుంచి నీరు బయటికి రాకుండా సాయపడుతుంది. అందుకే, నీరు లేకుండా అవి ఎక్కువ కాలం బతుకుతాయని అమెరికాలోని మసాచుసెట్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్, బొద్దింకల శరీర నిర్మాణంపై పరిశోధనలు చేసే డాక్టర్ జోసెఫ్ కాంకెల్ చెప్పారు.

బొద్దింకల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయి.

బొద్దింక అనేది చెత్త నుండి పుస్తకాలు, పండ్లు, స్వీట్లు, ఆహారం వరకు ప్రతిదీ తినే జీవి. కానీ బొద్దింకలు ఫుడ్ పాయిజనింగ్, టైఫాయిడ్, అలెర్జీ, దద్దుర్లు, కళ్ళ నుండి నీరు కారడం, నిరంతర తుమ్ములు, అనేక తీవ్రమైన వ్యాధులను కూడా వ్యాపిస్తాయి.

శ్వాస లేకుండా 40 నిమిషాలు

బొద్దింక గురించి అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే అది దాదాపు 40 నిమిషాలు తన శ్వాస లేకుండా ఉండగలదు. అందుకే అది నీటిలో మునిగి చనిపోదు. బొద్దింక జీవితకాలం దాదాపు 1 సంవత్సరం. అలాగే బొద్దింక పెద్దదిగా మారడానికి దాదాపు 4 నెలలు పడుతుంది.

గర్భధారణ సమయంలో మహిళలు ఖర్జూరాలు ఎందుకు తినాలి? ప్రయోజనాలేంటి?



అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. ఖర్జూరాలు ఫోలేట్ చాలా మంచి మూలంగా పరిగణిస్తారు. ఇది అందరికీ అవసరమైనదిగా ఉంటుంది. కానీ గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ముఖ్యమైనది. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా ఫోలేట్ సప్లిమెంట్లను తీసుకోవాలని సలహా ఇస్తారు వైద్యులు. అందుకే మహిళలు గర్భధారణ సమయంలో ఖర్జూరాలు తినేటప్పుడు అవి గొప్ప పోషక మద్దతును అందిస్తాయి. మీకు డయాబెటిస్ ఉంటే, ఖర్జూరాలను తీసుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే ఇందులో చక్కెర అధికంగా ఉంటుంది. వీటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఫైబర్, పోటాషియం.. మరెన్నో..: ఖర్జూరాలు ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, ఫోలేట్, విటమిన్ కె, విటమిన్ బి6 వంటి ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. ఈ పోషకాలు శిశువు ఆరోగ్యకరమైన అభివృద్ధికి, తల్లి ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. సహజ శక్తికి మూలం: ఖర్జూరాలు కార్బోహైడ్రేట్ల సహజ మూలం. ఇవి గర్భధారణ సమయంలో తక్షణ శక్తిని అందించగలవు, అలసటతో పోరాడగలవు. మిమ్మల్ని చురుకుగా ఉంచుతాయి. అవి జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి: ఖర్జూరాలలో అధిక ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ఇది గర్భధారణ సమయంలో సాధారణ సమస్య. ఫైబర్ క్రమం తప్పకుండా ప్రేగు కదలికలను ప్రోత్సహించడానికి, జీర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం.. గర్భం చివరి దశలలో ముఖ్యంగా చివరి కొన్ని వారాలలో ఖర్జూరాలు తినడం వల్ల గర్భాశయ విస్తరణను ప్రోత్సహిస్తుంది. ఖర్జూరాలు రక్తపోటు నియంత్రణ: ఖర్జూరాలలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటు స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తపోటులో హెచ్చుతగ్గులను అనుభవించే గర్భిణీ స్త్రీలకు ఇది ప్రయోజనకరంగా ఉండవచ్చు. బొద్దింకలు తల తెగినా ఎలా బతుకుతాయి?.. ఆహార లేకుండా ఎన్ని రోజులు.. స్టార్ గుర్తు ఉన్న రూ.500 నోటు నకిలీదా..? ఆర్బీఐ ఏం చెప్పింది! ఒక్క ఫోన్ కాల్.. అకౌంట్ నుంచి రూ.1.4 కోట్లు మాయం.. రోజుకు కేవలం రూ.50 పెట్టుబడితో మీ చేతికి రూ. 35 లక్షలు పుష్కలంగా ఐరన్: గర్భధారణ సమయంలో ఐరన్ లోపం ఒక సాధారణ ఆందోళన. ఖర్జూరాలు ఇనుముకు మంచి మూలం. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి, రక్తహీనతను నివారించడానికి అవసరం. వాటికి యాంటీఆక్సిడెంట్ లక్షణాలు: ఖర్జూరాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడంలో సహాయపడతాయి.

కొబ్బరికాయలో దాగివున్న ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..!



కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది. కొబ్బరి ఉత్పత్తులను ఏ రకంగా తిన్నా కూడా శరీరానికి బోలెడు బెనిఫిట్స్ అందుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి పోషకాలు సమృద్ధిగా ఉన్న కాయ. కొబ్బరి నీళ్లు, కొబ్బరి పాలు, కొబ్బరి నూనె విలువైనవి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, సహజ ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఫలితంగా కొబ్బరిని ఏ రకంగా చూసుకున్న కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయని అంటున్నారు. కొబ్బరితో కలిగే శక్తివంతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. కొబ్బరి నూనెతో చాలా మంది ఆయిల్ పుల్లింగ్ చేస్తుంటారు. దంత క్షయం, ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులను కలిగించే బాక్టీరియాను కొబ్బరి నూనెను పుక్కిలించి తగ్గించుకోవచ్చు. కొబ్బరిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫైబర్, కొవ్వు సమృద్ధిగా ఉండి, ఇన్సులిన్ నిరోధకతను తగ్గించడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. కొబ్బరిలో ఫినోలిక్ సమ్మేళనాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి యాంటీఆక్సిడెంట్లు, ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి, %ణచీూ% నష్టం జరగకుండా కాపాడతాయి. కొబ్బరి నూనెలోని సమృద్ధిగా ఉన్న యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి, కీమోథెరపీ వల్ల కలిగే కణాలు చనిపోకుండా కాపాడే అవకాశం ఉంది కూడా. కొబ్బరిలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వయస్సుతో పాటు కలిగే ఎముకల నష్టం నుంచి రక్షిస్తుంది. చాలా మంది సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తారు. స్టైల్ కోసం యువతలో ఎక్కువగా ఇది కనిపిస్తుంది.

బచ్ పన్ స్కూల్ లో జిల్లా స్థాయి గట్కా టోర్నమెంట్ మరియు సెలెక్షన్స్ ప్రారంభం






చింతల్,సెప్టెంబర్29(విజన్ పక్షం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ వెంకటేశ్వర నగర్లోని బచ్‌పన్ స్కూల్‌లో టీవీఆర్ స్కూల్ కరస్పాండెంట్ టి.వంశీకృష్ణరెడ్డి ఆధ్వర్యంలో 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహణలో భాగంగా జిల్లా స్థాయి గట్కా టోర్నమెంట్ మరియు సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి హాజరయ్యి క్రీడా మైదానాన్ని ప్రారంభించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గట్కా అనేది ఆట కాదు ఓ యుద్ధకళ.గట్కా క్రీడ ఆత్మరక్షణకు,శారీరక నియంత్రణకు,ఏకాగ్రతకు మరియు ఆత్మవిశ్వాసానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రస్తుతం ఈ సాంప్రదాయ క్రీడకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందన్నారు.క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి మరింత కష్టపడి ముందుకు సాగాలని సూచించారు.అనంతరంపాల్గొన్న క్రీడాకారులు,కోచ్‌లు మరియు నిర్వాహకులకు అభినందనలు తెలియజేసారు. ఎంపికయ్యే క్రీడాకారులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బసుపల్లి నాగదీప్ గౌడ్,జ్ఞానేశ్వర్,మనోహర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి విద్యపీఠనికి 20 గుంటల భూదానం

దాతలుగా కౌన్సిలర్ బండారు శైలజ ఆగిరెడ్డి, బండారు శ్రీనివాస్ రెడ్డి

చేవెళ్ల రెవిన్యూ పరిధిలోని సర్వే నెం.4లోని 20 గుంటలు



చేవెళ్ల, సెప్టెంబర్ 30 (విజన్ పక్షం): బండారు చేవెళ్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 4లో ఉన్న 20 గుంటల భూమి 4 కోట్ల విలువ చేసే భూమిని శ్రీ సరస్వతి విద్యాపీఠం సంస్థకు చేవెళ్ల మాజీ సర్పంచ్ ప్రస్తుత కౌన్సిలర్ శ్రీమతి బండారి శైలజ ఆగిరెడ్డి, బండారి శ్రీనివాస్ రెడ్డి (చెన్నారెడ్డి), విరాళంగా అందజేశారు ఈ భూమిని 10 గుంటల చొప్పున రెండు భాగాలుగా, 20 గుంటల భూమిని ఈరోజు చేవెళ్ల తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం సంస్థ పేరుపై రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. విద్యాభివృద్ధి, సంస్కారవంతమైన విద్యను అందించే లక్ష్యంతో పనిచేస్తున్న సరస్వతి విద్యాపీఠం సంస్థకు భూమిని అందజేయడం పట్ల ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాపీఠం తెలంగాణ ప్రాంత కార్యదర్శి శ్రీమతి వెంకటలక్ష్మి, భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి రవీంద్ర శర్మ , రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దశరథ్ రెడ్డి, పూర్వ ఆచార్యులు గోపాల్ రెడ్డి, నారాయణ, శివరాజు, భోజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.